క్లుప్తంగా

గుండాల సీఐగా రవీందర్ బాధ్యతలు



గుండాల: గుండాల సీఐగా ఎల్.రవీందర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం వీఆర్ నుంచి రవీందర్ గుండాలకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మండలంలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని తెలిపారు.

'పొంగులేటి వెంటే పయనం'

అశ్వాపురం: మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఏ నిర్ణయం తీసుకున్నా ఆయన వెంటే ఐక్యంగా ముందుకు సాగుదామని పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య అన్నారు. మండల పరిధిలోని చింతిర్యాల కాలనీ గ్రామ పంచాయతీలో సోమవారం శ్రీనన్న సైన్యం కమిటీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాయం, బ్రహ్మయ్య మాట్లాడుతూ... పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా మాజీ ఎమ్మెల్యే పాయం హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతి ఒక్కరు సైనికుడులా పని చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు షర్ఫియుద్దీన్, ఎంపీటీసీలు కమటం నరేష్, కొర్సా ముత్తయ్య, నాయకులు ముత్తినేని వాసు, ఓరుగంటి రమేష్, కిలారు శేషగిరి, తెల్లం వీరభద్రం, సత్యనారాయణరెడ్డి, పున్నా రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మల్లూరు దేవస్థానానికి ప్రత్యేక బస్ సర్వీస్

మణుగూరు రూరల్: నరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని టీఎస్ఆర్టీసీ మణుగూరు డిపో నుండి మల్లూరి దేవస్థానానికి ప్రత్యేక బస్ సర్వీస్‌ను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ స్వామి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్వామి వారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం ప్రతీ రోజు ఉదయం 8గంటలకు సురక్షా బస్టాండ్ నుండి బస్ సర్వీస్ బయలుదేరుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ధాన్యం కల్లాల పరిశీలన

మణుగూరు రూరల్: మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కుంకుడుచెట్ల గుంపు ప్రాంతంలో గల రైతుల ధాన్యం కల్లాలను సోమవారం సొసైటి చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు సందర్శించి ధాన్యాన్ని పరిశీలించారు. అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు తమ ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వరి కోయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సీఈఓ జ్ఞానదాస్, రైతులు పాల్గొన్నారు.

తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఆదినారాయణ

చండ్రుగొండ : అకాల వర్షానికి తడిచిన ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని నియోజకవర్గ నాయకుడు జారే ఆదినారాయణ డిమాండ్ చేశారు. మండలంలోని దామరచర్ల గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో కాటా అయిన ధాన్యం బస్తాలను ఆయన సోమవారం పరిశీలించారు. కేంద్రంలో ఉన్న ధాన్యానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని లేని పక్షంలో రైతులతో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

బదిలీ ఎంపీడీఓకు సన్మానం



ఎంపీడీఓను సత్కరిస్తున్న సిబ్బంది

ములకలపల్లి : ములకలపల్లి ఎంపీడీఓగా విధులు నిర్వహించి. బదిలీపై దమ్మపేట మండలానికి వెళ్తున్న సీహెచ్. నాగేశ్వరరావును ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు సున్నం నాగమణి, వైస్ఎంపీపీ కొడుమూరి పుల్లారావు, కో–ఆప్షన్ సభ్యుడు జబ్బార్ పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. ఎంపీటీసీలు శనగపాటి మెహరమణి, నూపా సరోజిని, మడకం విజయ, కొర్రి భద్రం, సున్నం సునిత, పీఆర్ ఏఈ శివలాల్, అధికారులు పాల్గొన్నారు.

ఐక్యతతోనే సమస్యల పరిష్కారం

వాడవాడలా మేడే వేడుకలు

ఐక్యతతో ఉద్యమిస్తే సమస్యలు పరిష్కారమవుతాయని పలువురు నాయకులు అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు సోమవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీలు, కార్మిక సంఘాల నాయకులు భారీ ర్యాలీగా తరలివెళ్లి జెండాలను ఆవిష్కరించి నినాదాలు చేశారు. మేడే ఆవిర్భావాన్ని, గొప్పతనాన్ని వివరించారు. శ్రమదోపిడీ లేని సమాజం కోసం అందరం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమాల్లో పార్టీలు, సంఘాలు నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

–సాక్షినెట్‌వర్క్



మణుగూరు రూరల్: జెండా ఎగురవేసి నినాదాలు చేస్తున్న నాయకులు



భద్రాచలంఅర్బన్: నినాదాలు చేస్తున్న నాయకులు



జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రావులపల్లి రాంప్రసాద్



అన్నపురెడ్డిపల్లిలో..



ఆళ్లపల్లిలో..



అశ్వారావుపేటరూరల్: ర్యాలీలో నాయకులు



ములకలపల్లి : జగన్నాథపురంలో..



దమ్మపేట: సీఐటీయూ ఆధ్వర్యంలో..



గుండాలలో..



మణుగూరుటౌన్: బీటీపీఎస్‌లో..



చర్ల: ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ర్యాలీ..



అశ్వాపురం: గౌతమీనగర్ కాలనీలో..



కరకగూడెంలో..



చండ్రుగొండలో..



దుమ్ముగూడెంలో..

ఆర్థికసాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వీరయ్య

భద్రాచలంటౌన్: ప్రభుత్వం లబ్ధిదారులకు అందజేస్తున్న ఆర్థిక సాయాన్ని ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 39 మంది లబ్ధిదారులకు సుమారు రూ.3.9 లక్షల విలువ చేసే చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఆర్ఐ బిక్కులాల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు

మణుగూరుటౌన్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ చేస్తూ తీసుకున్న నిర్ణయానికి కృతజ్ఞతగా సోమవారం మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఐటీఐ కాంట్రాక్టు ఉద్యోగులు మాట్లాడుతూ... 15 ఏళ్లుగా చాలీ చాలని వేతనాలతో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్స్‌ను రెగ్యులర్ చేస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర్‌రావు అంబేడ్కర్ సచివాలయం ప్రారంభంరోజున తొలి సంతకం చేయడం సంతోషించాల్సిన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు ఉద్యోగులు జీవీ కృష్ణారావు, ఎం. శ్రీనివాసరావు, నర్సయ్య సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగసభను జయప్రదం చేయండి

అశ్వాపురం: ఈ నెల 7న బీఎస్పీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ భరోసా బహిరంగసభను జయప్రదం చేయాలని బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ నల్లగట్ల రఘు అన్నారు. ఈ మేరకు బహిరంగ సభ వాల్ పోస్టర్లను అశ్వాపురంలో పార్టీ నాయకులు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి మాయావతి ఆధ్వర్యంలో జరిగే సభకు జిల్లా వ్యాప్తంగా ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, భాగవతపు సతీష్, మల్లికార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

హరిప్రసాద్‌కు 'కార్మిక రత్న'



అవార్డు తీసుకుంటున్న హరిప్రసాద్

బూర్గంపాడు: ఐటీసీ పీఎస్‌పీడీ గుర్తింపు కార్మికసంఘం(టీఎన్‌టీయూసీ) అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్‌కు ఎన్‌టీఆర్ కార్మిక రత్న అవార్డు దక్కింది. మేడే సందర్భంగా హైదరాబాద్‌లోని టీడీపీ కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ చేతుల మీదుగా ఆయన అవార్డు తీసుకున్నారు. ఐటీసీ పీఎస్‌పీడీ గుర్తింపు కార్మికసంఘం ఎన్నికల్లో ఘనవిజయం సాధించటంతో పాటుగా కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం చేయించినందుకు గాను ఆయనకు ఈ అవార్డును అందించి ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, టీఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎంకే.బోస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పోటు రంగారావు, వీరమాచనేని రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

దమ్మపేట: గేదేల కోసం పాక వేసుకుని కొంతకాలం ఉంటానని చెప్పి, ఖాళీ చేయకుండా ఉన్న వ్యక్తిపై పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామానికి చెందిన మందలపు గాంధీకి మండలంలోని మందలపల్లి గ్రామంలో రోడ్డ పక్కనే మూడు ఎకరాల ఖాళీ స్థలం ఉంది. ఆ స్థలంలో పాట్లూరి ప్రవీణ్ అనే వ్యక్తి గేదెలు కోసం పాకవేసుకుని ఉంటానని, కొద్దికాలం తరువాత ఖాళీ చేస్తానని చెప్పి చుట్టిల్లు వేసుకున్నాడు. కొద్దిరోజులుగా ఆ స్థలం నుంచి ఖాళీ చేయమని యజమాని గాంధీ పలుమార్లు అడగగా, ప్రవీణ్ ఖాళీ చేయలేదు. ఇదే విషయమై గాంధీ బంధువులు ఖాళీ చేమయని అడగగా, దురుసుగా సమాధానం ఇచ్చాడు. స్థల యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు.

కంచు పెద్దమ్మతల్లి జాతర మహోత్సవం



అమ్మ వారి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలో కొలువుదీరిన శ్రీ కంచు పెద్దమ్మతల్లి జాతర మహోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో అమ్మవారికి అభిషేకాలు, అలంకరణలు, అర్చనలు, ధూపదీప నైవేద్యాలు, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అమ్మవారి కల్యాణ మహోత్సవాన్ని వేడుకగా జరిపించారు. కల్యాణం అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

ఎమ్మెల్యే నివాళి



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

దమ్మపేట: సీనియర్ ఆర్‌ఎంపీ నల్లగట్ల కృష్ణకుమార్ మృతదేహానికి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సోమవారం నివాళులర్పించారు. దమ్మపేట గ్రామానికి చెందిన నల్లగట్ల కృష్ణకుమార్ ఆదివారం రాత్రి గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు వేర్వేరుగా, భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, దారా యుగంధర్, దారా మల్లిఖార్జునరావు, వహబ్, గోపిశాస్త్రి, మురహరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇంటర్నేషనల్ లియో క్లబ్ డే



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మణుగూరు రూరల్: లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ఇంటర్నేషనల్ లియో క్లబ్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లియో క్లబ్ సభ్యులైన విద్యార్థులతో ర్యాలీ, 2కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి భూక్యా తార, అడ్వైజర్ గాజుల రమేష్‌కుమార్, పాస్ట్ ప్రెసిడెంట్ భూక్యా ప్రసాద్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓలు



ఎంపీడీఓ రామారావు

గుండాల: ఆళ్లపల్లి ఎంపీడీఓగా ఎం.రామారావు సోమవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మండలంలో అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని తెలిపారు.

అన్నపురెడ్డిపల్లి ఎంపీడీఓగా అన్నపూర్ణ...



అన్నపూర్ణ

అన్నపురెడ్డిపల్లి: ఎంపీడీఓగా అన్నపూర్ణ బాధ్యతలు స్వీకరించారు. చండ్రుగొండ ఎంపీడీఓగా పని చేస్తూ అన్నపురెడ్డిపల్లికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా అన్నపూర్ణకు మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

చండ్రుగొండ ఎంపీడీఓగా రేవతి..



ఎంపీడీఓ రేవతి

చండ్రుగొండ : చండ్రుగొండ ఎంపీడీఓగా జీ రేవతి సోమవారం బాధ్యతలు చేపట్టారు. అన్నపురెడ్డిపల్లి ఎంపీడీఓగా పనిచేసిన ఆమె బదిలీపై ఇక్కడకు వచ్చారు.

దుమ్ముగూడెం ఎంపీడీఓ ముత్యాలరావు..



ముత్యాలరావు

దుమ్ముగూడెం: మండల ఎంపీడీఓగా ముత్యాలరావు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపీడీఓగా పని చేసిన చంద్రమౌళి మణుగూరు బదిలీ కావడంతో కలెక్టర్ అనుదీప్ ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న ముత్యాలరావుకి అదనపు బాధ్యతలు అందచేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. నూతన ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన ముత్యాలరావుకు పలువురు శుభాకాంక్షలు తెలియచేశారు.

అటెన్షన్ ప్లీజ్

రహదారిపై ఇసుక మేటలు..!



మండలపరిధిలోని గోపన్నగూడెం గ్రామ సమీపంలో ప్రధాన రహదారిపై ఇసుక మేటలు పేరుకుపోయాయి. నెలరోజుల క్రితం కురిసిన వర్షాలతో పొలాల్లో నుంచి ఇసుక, మట్టి కొట్టుకుని వచ్చి రహదారిపై మేట వేశాయి. ప్రధాన రహదారిపై ఇసుక మేటలు పేరుకుపోయి ఉండటంతో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదకరంగా ఉన్న ఇసుక మేటలను సంబంధిత రోడ్లు భవనాల శాఖ అధికారులు పట్టించుకొని తక్షణమే వాటిని తొలగించాలని వాహనదారులు, గ్రామస్తులు కోరుతున్నారు.

– అశ్వారావుపేటరూరల్

ప్రశ్నించాల్సిన అధికారి : రామిశెట్టి శ్రీనివాసరావు, ఏఈ, ఆర్‌అండ్‌బీ, అశ్వారావుపేట
సెల్ నంబర్ : 83091 62728

అడ్డదిడ్డంగా వాహన పార్కింగ్..

పర్ణశాల గుడి ఎదుటే వాహనాల నిలిపివేత

- ఇష్టారాజ్యంగా డ్రైవర్ల తీరు
- ఇబ్బందులు పడుతున్న భక్తులు



ఆలయం గేటు ఎదుట అడ్డదిడ్డంగా నిలిపిన వాహనాలు

దుమ్ముగూడెం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాలలో వాహన పార్కింగ్ అడ్డదిడ్డంగా ఉండటంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దూర ప్రాంతాల నుంచి ఆటోల్లో, వాహనాల్లో వచ్చిన భక్తులను ఆలయం దగ్గర దింపుతున్న డ్రైవర్లు వాహనాలను ఇష్టం వచ్చినట్టుగా పార్కు చేయడంతో భక్తులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాలను గుడి దగ్గరకు వదిలివేయడంతో నేరుగా ఆలయం ప్రధాన గేటు ముందే నిలపడంతో ఆ వాహనాలను తప్పుకుని గుడిలోకి వెళ్లేందుకు భక్తులు ఆపసోపాలు పడుతున్నారు. లోపలికి రాకుండా చూసే సెక్యూరిటీ సిబ్బంది వాహనాలను వదిలివేయడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. దేవస్థానం అధికారులు పార్కింగ్‌కుపై దృష్టి పెట్టి వాహనాలు దూరంగా పార్కింగ్ చేస్తే ఇబ్బందులు తప్పుతాయని భక్తులు కోరుతున్నారు. వారంతంతో పాటు పాఠశాలలకు, కాలేజీలకు వేసవి సెలవులు ఇవ్వడంతో కుటుంబసమేతంగా ఆలయానికి వచ్చేందుకు ప్రజలు ఆసక్తి చూపిస్తారు. ఆలయాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఆలయ అధికారులపై ఉంది. ఇప్పటికైనా వాహనాలను ఆలయం దగ్గర వరకు అనుమతించకుండా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.